మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట




విద్యార్థులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

## హాస్టల్ వార్డెన్‌కు
# మెమో జారీ

- షెడ్యూల్డ్ తెగలు బాలుర కళాశాల వసతి గృహాన్ని షెడ్యూల్డ్ కులాల
- బాలుర వసతి గృహం తనిఖీ చేసిన రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 12 ప్రభాతవార్త:** రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో షెడ్యూల్డ్ తెగలు బాలుర కళాశాల వసతి గృహం, షెడ్యూల్ కులాలు బాలుర వసతి గృహం, జడ్చర్లలో బాలికల మినీ గురుకులంను ఆదివారం తనిఖీ చేశారు. ముందుగా జిల్లా కేంద్రంలో మెట్టుగడ్డలో గల షెడ్యూల్డ్ తెగలు బాలుర కళాశాల వసతి గృహం వెంకటేశ్వర కాలనీలో ఉన్నషెడ్యూల్ కులాలు బాలుర వసతి -మిగతా3లో..



పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే

## పోలియో మహమ్మారిని
# నిర్మూలిద్దాం..

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...**

**కల్వకుర్తి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు మున్సిపాలిటి కార్యాలయంలో ఆదివారం వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కార్యమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ చిన్నారుల్లో పోలియో వ్యాధి నివారణకు అప్పుడే పుట్టిన శిశువు మొదలుకొని 5సంవత్సరాల లోపు పిల్లలకు కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో డ్రాప్స్ వేయించడం ద్వారా దేశాన్ని పోలియో రహిత భారతంగా నిలబెట్టడంలో -మిగతా3లో..

## టపాసుల విక్రయదారులు చట్టపరమైన
# నియమాలను పాటించాలి

**మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి**



**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 12 ప్రభాతవార్త:** దీపావళి పండుగ సందర్భంగా జిల్లాలో టపాసులు విక్రయించే యజమానులు తెలంగాణ ఎక్స్ ప్లూజివ్ ఆక్ట్ 1884, ఎక్స్ప్లో జివ్ రూల్స్ 2008 ప్రకారం అనుమతులు (లైసెన్సులు) తీసుకోవడం తప్పనిసరి అని జిల్లా ఎస్పీ డి. జానకి తెలిపారు. టపాసుల విక్రయ దుకాణాలు రద్దీ ప్రదేశాలు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాలు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు లేదా పెట్రోల్ బంకులు సమీపంలో అలాగే వివాదాస్పద స్థలాలలో ఏర్పాటు చేయరాదు. సంబంధిత తహసీల్దార్, ఫైర్ విభాగం, పోలీసు శాఖ సూచించిన ప్రదేశాల్లో మాత్రమే లైసెన్స్ ఉన్న వ్యాపారులు షాపులు నిర్వహించవలసిందిగా సూచించారు. లైసెన్స్ గడువు ముగిసిన వారు ముందస్తుగా పర్మిషన్/రిన్యువల్ తీసుకొని మాత్రమే టపాసుల విక్రయం కొనసాగించాలి, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలు కూడా భద్రతా నియమాలు పాటిస్తూ, పిల్లలను పెద్దల పర్యవేక్షణలో టపాసులు కాల్చేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## పూర్తికావస్తున్న కోనేరు ప్రక్షాళన

**త్వరలో భక్తులకు అందుబాటులోకి తెస్తాం: మంత్రి**

**మక్తల్ టౌన్, అక్టోబరు 12 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణంలో వెలసిన అతి పురాతనమైన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవస్థానం కోనేరును పూర్వ వైభవంలోకి తీసుకొచ్చామని తెలిపారు. కొన్ని పదుల సంవత్సరాలుగా పురాతన కట్టడమైన కోనేరును పూర్తిగా చెత్తా చెదారంతో నింపగా దాన్ని ఎవరూ పట్టించుకోలేదని కోనేరు పూర్తిగా కనుమరుగైపోగా, ప్రస్తుతం గత రెండు నెలల నుండి కష్టపడి కోనేరు ప్రక్షాళనతో పూర్తి హంగులతో జాతర మహోత్సవాల వరకు ఆంజనేయస్వామి పాదాలను కడిగే విధంగా భక్తులకు అందుబాటులోకి తెచ్చి కొత్త హంగులతో తుది మెరుగులు దిద్ది ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలియజేశారు.



కోనేరును ప్రక్షాళన చేస్తున్న దృశ్యం

## అందరి ఆమోదంతో పార్టీ కోసం
# పనిచేసే వారిని నియమిస్తాం

- బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది
- డిసిసి అధ్యక్షుల ఎంపిక కోసం నివేదికను ఏఐసిసికి అందిస్తాం
- డిసిసి ఎన్నికల అబ్జర్వర్, పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వేలు నారాయణస్వామి





సమావేశంలో మాట్లాడుతున్న డిసిసి ఎన్నికల అబ్జర్వర్, పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వేలు నారాయణస్వామి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల ఆమోదం మేరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడే అభ్యర్థులను అందరి ఆమోదంతో ఎన్నుకుంటామని పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి, డిసిసి ఎన్నికల అబ్జర్వర్ వేలు నారాయణ స్వామి అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్‌రెడ్డి నివాసంలో డీసీసీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల డిసిసి అధ్యక్షుల ఎన్నికల కోసం ఏఐసీసీ తనను అబ్జర్వర్‌గా పంపించారని నారాయణస్వామి అన్నారు. ఈ మూడు జిల్లాలకు సంబంధించి ఆశావాహుల ద్వారా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, సేవాదళ్ సభ్యుల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. తమకు వచ్చిన దరఖాస్తుల ఆధారంగా అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించి వారితో సమావేశమవుతామన్నారు. వారి హోదా పార్టీ కోసం వారు చేసిన కృషి ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని నివేదికను ఏఐసీసీకి ఈనెల 22వ తేదీ వరకు పంపడం జరుగుతుందన్నారు. ఆదివారం రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి నాగర్ కర్నూల్ డిసిసి అధ్యక్ష పదవి కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 4 గంటలకు సమావేశం ఏర్పాటు చేసి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వారితో ప్రత్యేక సమావేశం ఉంటుందన్నారు. మూడు రోజుల పాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాలలో డీసీసీ అభ్యర్థుల ఎంపిక కోసం ఇక్కడే ఉండి సమావేశాలను ఏర్పాటు చేసి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తామన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు నారాయణస్వామి సమాధానం ఇస్తూ 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు కేటాయించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కృత నిశ్చయంతో ఉందన్నారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో బీసీలకు రిజర్వేషన్లు కేటాయించిన విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు పరచాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. కొందరు కోర్టును ఆశ్రయించినట్లు తన దృష్టికి వచ్చిందని సుప్రీంకోర్టు గతంలోనే తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించి ఇచ్చిన తీర్పులు పరిగణలోకి తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి కృత నిశ్చయంతో ఉందన్నారు. డిసిసి అధ్యక్షుల ఎంపిక ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ఆదేశాల మేరకు వారే ప్రకటన చేస్తారని వేలు నారాయణస్వామి అన్నారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్లా రాజేష్ రెడ్డి,ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్, అబ్జర్వర్లు బొజ్జ సంధ్యారెడ్డి, సాంబుల శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్, కోటేష్, గ్రంధాలయ చైర్మన్ రాజేందర్ తదితరులున్నారు.

## అలంపూర్ అభివృద్ధికి రూ.15 కోట్లు మంజూరు

**గద్వాల, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లాలోని ఉన్న అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆలంపూర్ మున్సిపాలిటీకి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రూ. 15 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారు. అలంపూర్ మున్సిపాలిటీలోని ఉన్న పది వార్డులలో వివిధ అభివృద్ధి పనులకై ఈ నిధులు మంజూరు చేశారని అలంపూర్ రాష్ట్ర టెలికం అడ్వైజర్ కమిటీ డైరెక్టర్ ఇస్మాయిల్ తెలిపారు. అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ చొరవతో అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని అలంపూర్ మున్సిపాలిటీకి ప్రత్యేకంగా అభివృద్ధి కొరకు 15 కోట్ల రూపాయలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృషి తో ఈ నిధులను మంజూరు కావడం జరిగిందని ఇస్మాయిల్ తెలిపారు. జీవో నెంబర్ 254 జీవోతో ప్రత్యేకంగా గత నెల 18 వ తేదీ రూ.15 కోట్లు మంజూరు చేస్తున్నట్లు జీవో విడుదల అయిందని ఇస్మాయిల్ తెలిపారు. అలంపూర్ మున్సిపాలిటీ లోనే ఉన్న పది వార్డులలో వివిధ అభివృద్ధి పనులకై దాదాపు లక్షలలో వెచించి అభివృద్ధి చేయడం జరుగుతుందని వారు అన్నారు. త్వరలోనే ఈ నిధులు మంజూరు అవుతాయని ఒకటవ వార్డు నుండి పదవ వార్డు వరకు సిసి రోడ్లు, డ్రైనేజీలు వివిధ అభివృద్ధి సంక్షేమ అభివృద్ధి పథకాలను తెలిపారు. ఈ అభివృద్ధి పథకాలతో అలంపూర్ రూపురేఖలు మారబోతున్నాయని ఇస్మాయిల్ అన్నారు. అలంపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికై రూ. 15 కోట్లు మంజూరు కావడం చాలా సంతోషకరమని అల్లంపూర్ ప్రజలు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌కు, రాష్ట్ర టెలికం అడ్వైజర్ కమిటీ సభ్యుడు ఇస్మాయిల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



రాష్ట్ర టెలికం అడ్వైజర్ కమిటీ సభ్యుడు ఇస్మాయిల్‌కు కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్

## మాజీ ప్రధానీ ఇందిరా దేశానికి కన్న తల్లిలా ఉంది

- ప్రధాని మోడీ అండతోనే దళితులపై దాడులు
- దేశంలో దళిత ఐఏఎస్, ఐపిఎస్, జడ్జిలకు రక్షణ లేదు
- హర్యానాలో ఐపిఎస్ పురన్ కుమార్ ఉన్నత అధికారుల వేధింపులకు బలి
- నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మల్లురవి

**కల్వకుర్తి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ అండతోనే దళితులపై దాడులు జరుగుతున్నాయని నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి పేర్కొన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఘవాయి కి అవమానం జరిగితే బిజెపి పాలకులు, ప్రధాని నరేంద్ర మోడీ ఎందుకు ఖండించలేదని బిజెపి పై నిప్పులు చెరిగారు. మాజీ ప్రధానీ ఇందిరా దేశానికి కన్న తల్లిలా పాలన అందించిందన్నారు. ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ దేశంలో దళిత ఐఏఎస్,ఐపిఎస్,లకు రక్షణ లేకుండా పోయిందని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గావాయిపై లాయర్ చెప్పు విసిరితే కనీసం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బీజేపీ ప్రశ్నించారు. దళితులు మనువాదులపై పోరాటానికి సిద్ధంగ ఉండాలని పిలుపు ఇచ్చారు. హర్యానాలో ఐపిఎస్ పురన్‌కుమార్ ఉన్నత అధికారుల వేధింపులకు బలైతే బిజెపి నాయకులు ఎందుకు ఖండించడం లేదని అన్నారు. బిజెపి రామాలయం అంటూనే రాజ్యాంగాన్ని కూల్చుతున్నదని పేర్కొన్నారు. దళితులకు రిజర్వేషన్ వల్లే ఉద్యోగాలు వచ్చాయని చిన్నచూపు తో వేధింపులు జరుగుతున్నాయనీ ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నత ఉద్యోగాల్లో ఉన్న తమ జాతిపై వేధింపులు తప్పడం లేదు ఇలాగే కొనసాగితే దళితులు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. సబ్బండ వర్గాల ప్రజలకు న్యాయం కాంగ్రెస్ తోనే చేకూరుతుందని అన్నారు. ఆనాడు ఇందిరాగాంధీ దళితుల పక్షాన నిలిచారనీ,నేడు రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి దళిత పక్షాన నిలిచారని అన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ,మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ చోరీ అంశాన్ని
# ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**-సిడబ్ల్యుసి సభ్యులు మాజీ శాసనసభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి**



సంతకాల సేకరణ చేపడుతున్న దృశ్యం

**కల్వకుర్తి,అక్టోబర్ 12 ప్రభాతవార్త:**ఓట్ చోరీఅంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సిడబ్ల్యుసిసభ్యులు మాజీఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు.కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్ మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ కార్యాలయంలో ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు ఓట్‌చోరీకి వ్యతిరేకంగా నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిడబ్ల్యుసి సభ్యులు కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ చోరీ అంశాన్ని నాయకులకు కార్యకర్తల వివరించి ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సంతకాలు సేకరించి ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నరసింహ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాజాపూర్‌లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ శతాబ్ది ఉత్సవాలు

- ఆకట్టుకున్న పథ సంచలన్
- స్వాగతం పలికిన కార్యకర్తల తల్లిదండ్రులు
- మహిళల యువత దేశ రక్షణ కోసం నడుం బిగించాలి
- విదేశీ వస్తువులకు స్వస్తి చెప్పి.. స్వదేశీ వస్తువులను వాడుదాం





పథ సంచలన్ కార్యక్రమం నిర్వహిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు

**నారాయణపేట టౌన్, అక్టోబరు 12 ప్రభాతవార్త :** నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పథ సంచలన్ కార్యక్రమాన్ని జాజాపూర్ గ్రామ రైస్ మిల్లు నుండి గ్రామ పురవీధుల గుండా ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానానికి చేరుకున్నారు. ముందుగా ప్రార్థనతో పథ సంచలన్ ప్రారంభించారు.పథ సంచలన్ పాల్గొన్న స్వయం సేవకులకు అడుగడుగునా ప్రజలు, మహిళలు పూల వర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. పథ సంచలన్‌లో పెద్ద మొత్తంలో స్వయం సేవకులు పాల్గొన్నారు. వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యంహిందూ వాహిని తెలంగాణ రాష్ట్ర మంత్రి యాదిరెడ్డి బిజ్వర్ గురూజీ శక్తి పరా శ్రీలు మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి గ్రామ గ్రామానికి ఆర్‌ఎస్ ఎస్ కార్యకర్తగా ఉంటూ దేశానికి సేవ చేయాలని వారు పిలుపునిచ్చారు. దేశ రక్షణకు యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. దేశం కోసం ధర్మం కోసం యువత పనిచేస్తూ దేశం కోసం పనిచేసే దేశభక్తులందరినీ ఆర్‌ఎస్ఎస్ ప్రోత్సహిస్తుందన్నారు. దేశ సంఘటితం కోసం స్థాపించిన ఆర్‌ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందని ఈ దేశం కోసం పనిచే స్తుందని అన్నారు. హిందువులో సంఘటితశక్తి నెలకొంటుందని స్వయం సేవకుల నిత్య పోరాటాలు మరువలేనివని కొనియాడారు. దేశ రక్షణ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సాధ్యమని ఆర్‌ఎస్ఎస్ఏ మతానికి ఏ వర్గానికి వ్యతిరేకం కాదని ఈ దేశం కోసం పని చేస్తుందని స్పష్టం చేశారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో విభిన్న రంగాల్లో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోనే అనేక దేశాలలో పనిచేస్తుందన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. ఆర్‌ఎస్‌ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్కూరు మండల శాఖ స్వయం సేవకులు పాల్గొన్నారు.



దేవరకద్రలో సమయానికి బస్సులు లేక పరిమితికి మించి ప్రయాణిస్తున్న ప్రయాణికులు

## ఆటో... ప్రయాణం ఎటో...

## బీసీ కులాల జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు

**ఉప్పునుంతల, అక్టోబరు 12 ప్రభాతవార్త :** అచ్చంపేట బీసీ కులాల జాయింట్ యాక్షన్ కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. ఆదివారం పట్టణంలోని పటేల్ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ బీసీ కులాల జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేశారు. అంతకుముందు పాల్గొన్న బీసీ కులాల సోదరులు, కుల సంఘాల పెద్దలు, మేధావులు, ఉద్యోగ, విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యం, విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్, స్థానిక, అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలలో బీసీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం అచ్చంపేట బిసి జేఏసీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు సాదేరాజు, గౌరవ సలహాదారులు వేణుగోపాల్, గణపతి, ఎంఎం గౌడ్, అధ్యక్షులుగా మండికారి బాలాజీ, ప్రధాన కార్యదర్శి కాశన్న యాదవ్, కోశాధికారిగా ద్యాగ అనిల్ కుమార్‌తో పాటు 21 మంది కో కన్వీనర్లను ఎన్నుకున్నారు.


రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సాదే రాజు

## కౌకుంట్లలో సిగ్నల్ లేక తీవ్ర ఇబ్బందులు

**దేవరకద్ర,అక్టోబరు 12 ప్రభాతవార్త :** కౌకుంట్ల మండల కేంద్రంలో జియో వినియోగదారులకు తీవ్ర కనెక్టివిటీ సమస్యలను ఎదుర్కొంటుంది. మొబైల్ ఇంటర్నెట్ సేవలు నిలిచిపోవడం, తరచూ కాల్స్ డ్రాప్ అవడం వంటి సమస్యలతో సతమతమవుతున్నట్లు కౌకుంట్ల మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కౌకుంట్ల మండలానికి ప్రభుత్వ కార్యాలయాలకు మండల పరిధిలోని ప్రజలు వివిధ కారణాలతో ఏదో ఒక పని మీద ప్రతిరోజు వస్తుంటారు. కానీ ఇక్కడికి వచ్చిన తర్వాత ఫోన్లు చేద్దామంటే జియో టవర్ లేక, సిగ్నల్ రాక, ఫోన్లు కలవని పరిస్థితి, ఫోన్ చేసుకోలేని పరిస్థితి నెలకొంది. దీనితో వేరే మొబైల్ యూజర్లను ప్లీజ్ ఒక ఫోన్ చేసుకుంటామని తీసుకుని మాట్లాడాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. కౌకుంట్ల మండల కేంద్రంలో జియో సేవలు ఎందుకు పునరుద్ధరణ చేయలేకపోతున్నారో చెప్పే నాధుడే లేకుండా పోయారు. ఎన్నిసార్లు కస్టమర్ కేర్ కు, అదే విధంగా జియో సంస్థ జిల్లా బాధ్యులకు, కొత్తకోట ఇంటర్నెట్ వారికి తెలిపిన వారికి ఏమాత్రం చీమకు పట్టినట్లేనా లేకపోవడం శోచనీయం. ఇప్పటికే కౌకుంట్ల గ్రామ ప్రజలు 90 ఇతర కంపెనీల మొబైల్ యూజర్‌లకు మారిపోయారు. కౌకుంట్ల మండల ప్రజలు 1500 పైగా వినియోగదారులు జియో నే వాడుతున్నారు. ఇప్పటికైనా జియో సంస్థ అధికారులు స్పందించి, కౌకుంట్ల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న మొబైల్ సిగ్నల్ కష్టాలను తీర్చాలని కోరుకుంటున్నారు.

## రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లు

**ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**

**దేవరకద్ర, అక్టోబరు 12 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలోని పుట్టపల్లి, గోపన్ పల్లి, వెళ్లే రోడ్డుకు ఇరువైపులా చెట్లు అడ్డంగా ఎపుగా పెరిగాయి. దీంతో ప్రయాణి కులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు. ఆ రోడ్డులో ప్రయాణించే వా హనాదారులు ఎదురుగా వచ్చే వా హనాలను గుర్తించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రయా ణికులు వాపోతున్నారు. మలుపుల వద్ద మరింత ప్రమాదకరంగా ఉం దని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కురుమూర్తి జాతర సమీపిస్తుండ దంతో ఈ రోడ్డు నుండి వందలాది వాహనాలు వెళుతుంటాయి. పరిస్థితి ఇలా ఉన్నా అధికారులు ఎవరు కూడా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేవరకద్ర, కౌకుంట్ల, మండల అధికారులు వెంటనే చొరవ తీసుకొని రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లను తొలగించి, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.


రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లు

## బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలి

**బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పాండు యాదవ్**

**నారాయణపేట, అక్టోబరు 12 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఆదివారం బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పత్రికా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు పాండు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారమే ఐక్యవేదిక ప్రధాన లక్ష్యమని అన్నారు. బీసీలు అగ్రకులాల ఆధీనంలో కాకుండా స్వీయ నాయకత్వాన్ని ఏర్పరచుకోవాలని పిలుపునిచ్చారు. మన ఓటు మనకే మన నాయకత్వానికి అనే నినాదంతో బీసీ యువత ఏకం కావాలని కోరారు. స్వాతంత్రం వచ్చిన 80 ఏళ్ల తరువాత కూడా బీసీలు రాజకీయ అధికారానికి దూరంగా ఉన్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. రాజకీయ అధికారాన్ని సాధించే దిశగా బీసీ కులాల ఐక్యవేదిక కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా 11 మంది బేరర్లతో కూడిన నూతన నారాయణపేట జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా జక్కనపల్లి టి.నర్సింహ ముదిరాజ్‌ను నియమించి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బొక్క కాశీనాథ్ ముదిరాజ్, సంధ్యమ్మ, విజయ్, మహేంద్ర, రాష్ట్ర కార్యదర్శులు భీమేష్ ముదిరాజ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న పాండు యాదవ్

## బొల్లె మోని కుంటకు

## గండిపడి వృథాగా పోతున్న నీరు

**మహబూబ్‌నగర్, అక్టోబరు 12 ప్రభాతవార్త :** మొన్న కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని గ్రామాలలో చెరువులు, కుంటలు నిండుకుండలా మారాయి. మండల పరిధిలోని కూచూరు గ్రామంలో గలబొల్లెమోని కుంటకు గండిపడి నీరంతా దిగువ ప్రాంతాలనికి వెళ్లి కింద ఉన్న పంట పొలాలకు నష్టం మిగిల్చింది. గ్రామ శివారులో గల కుంటకు ఆదివారం క్రితం గండిపడింది. దాంతో కుంట లోని నీరంతా కుంట ఆయకట్టులో సాగుచేసిన వరి పంటపై నుండి వృధాగా పోతుంది. అధికారులు కుంటకు మరమ్మతులు చేసి నీరు వృధా పోకుండా చూడాలని అధికారులను వేడుకుంటున్నారు.


కుంటకు గండిపడి నీరు వృథాగా పోతున్న దృశ్యం

## డ్రైవర్ ఓనర్స్‌ల సంక్షేమమే నా ధ్యేయం

**వడ్డేపల్లి, అక్టోబరు 12 ప్రభాతవార్త :** మండలం రాజోలి /వడ్డేపల్లి మండలలకు సంబంధించిన డ్రైవర్స్ అండ్ ఓనర్స్ ల సంక్షేమం కొరకు తాను నిరంతరం కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన వీరేష్ గౌడు అన్నారు. ఆదివారం వడ్డేపల్లి మండల కేంద్రమైన శాంతినగర్ పట్టణంలో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన అధ్యక్షునిగా వడ్డేపల్లి మండల పట్టణానికి చెందిన వీరేష్ గౌడ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన వీరేష్ గౌడ్ దృష్టికి డ్రైవర్స్/ ఓనర్స్ సమస్యలను కొందరు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షుడుగా ఎన్నికైన వీరేష్ గౌడ్ మాట్లాడుతూ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ తక్కువ ఎక్కువ బేధం లేకుండా కలిసికట్టుగా ఉంటూ తమ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఐక్యంగా ఉండి పోరాటం చేస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావన్నారు. నా వంతు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తగిన న్యాయం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ ఓనర్స్ కర్రెప్ప బాబు, రాజు, కృష్ణ, రాముడు,హెచ్ నరసింహ, సోమేశ్, సి.రాజు, హెచ్.ఈశ్వర్, బి.మద్దిలేటి, ఎరుకలి వెంకటేశు, తెలుగు రవి, బొంకూర్ అశోక్, కోడిగుడ్ల నరసింహ, కుమ్మరి మద్దిలేటి, కుమ్మరి పరిష, చాకలి మహేష్, చాకలి రాజు, చాకలి రమేష్, సైకిల్ షాప్ రమేష్. తురక బాబు, ఉదయ్ కుమార్ గౌడ్, ఆంజనేయులు, శాంతిరాజు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


నూతన అధ్యక్షుడిని సన్మానిస్తున్న దృశ్యం

# మహాసభలను జయప్రదం చేద్దాం

**నారాయణపేట టౌన్, అక్టోబరు 12 ప్రభాతవార్త :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు నవంబర్ 15,16 తేదీల్లో జిల్లా కేంద్రంలో జరిగే నారాయణ పేట్ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేద్దామని జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు డా. నగేష్ పిలుపునిచ్చారు. ఆదివారం నారాయణ పేట్ జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎస్. సాయికుమార్ అధ్యక్షుతన మహాసభల విజయవంతం కై సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం మార్పుకు విద్యార్థుల పాత్ర చాలా కీలకం. మన దేశంలో అసమానతలతో కూడిన విద్య విధానాన్ని విద్యార్థులకు బోధిస్తున్న స్థితిలో కామ్రేడ్ జార్జి రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ లో స్థాపించిన పిడిఎస్‌యు విద్యార్థి సంఘం 50 సంవత్సరాలకుపైగా అనేక సమస్యలపై ఉద్యమాలు నిర్వహించింది. విద్యార్థులు ఈ సమాజంలో అసమానతులకు వ్యతిరేకంగా, అందరికీ ఒకే రకమైన కామన్ విద్యావిధానం, శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆ వైపుగా విద్యార్థులను చైతన్య వంతం చేస్తున్నదన్నారు. కుల మత అసమానతలు పోవాలని మనుషులంతా సమానంగా జీవించే విధంగా సమాజంలో మార్పు రావాలని విద్యార్థులు ప్రయాణించాలని అన్నారు. అందుకు ఈ మహాసభలు తోడ్పాడాలని ఆకాంక్షించారు. పీడీ ఎస్ యూ విద్యార్థులు సమస్యపై బలమైన పోరాటాలు నిర్వహిస్తూ ముందుకు సాగాలని విద్యార్థులు పీడీ ఎస్ యూ ఆధ్వర్యంలో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. పిడిఎస్ యు ఆహ్వాన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎస్. సాయికుమార్, కోశాధికారి గా అజయ్ కుమార్ 60 మందితో కమిటీ ని ఎన్నుకోవడం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది ఎం.కాలేశ్వర్, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి బోయిన్ పల్లి రాము, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పి.రామకృష్ణ , మాజీ జిల్లా నాయకురాలు శారద , జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్, జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, సహాయ కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి మహేష్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న పిడిఎస్‌యు నాయకులు

### సమాచార హక్కు చట్టాన్ని నిరక్ష్యం చేస్తున్న

# అధికారులపై చర్యలు తీసుకోవాలి

**వార్షికోత్సవ సభలో రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్**

**నారాయణపేట టౌన్, అక్టోబరు 12 ప్రభాతవార్త :** సమాచార హక్కు చట్టాన్ని నిరక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో సమాచార హక్కు చట్టం 2005, 20వ వార్షికోత్సవం సందర్భంగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు పంతిగి చిన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్యఅతిథిగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొని మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం2005 ,అక్టోబర్ 12న అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా ల్లో వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని అధికారికంగా నిర్వ హించాలని చెప్పినప్పటికీ వివిధ జిల్లాలో అధికారులు నిరక్ష్యం చేస్తూ, ఆర్టీఐ గురించి అవగాహన కల్పించలేక పోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పాలనలో పారదర్శ కత, జవాబుదారీతనం పెంపొందించకుండా, అవినీతిని నిర్మూలించకుండా పోయిందని విమర్శించారు. ఈ సమావేశంలో లీగల్ అడ్వైజర్ లక్ష్మీ నారాయణ, జిల్లా ఇంచార్జీ ఎడ్ల కుర్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా సభ్యులు గజలప్ప, జిల్లా సలహాదారు జిందప్ప, నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జీ గణేష్, అసెంబ్లీ సభ్యులు సంధ కృష్ణ, మాణిక్యాల రమేష్, మండల అధ్యక్షులు వెంకటయ్య, బ్రహ్మయ్య, మురళి, రాము,రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్

## నేడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సమావేశం

**నారాయణపేట టౌన్, అక్టోబరు 12 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ - బ్లాక్, మండల సీనియర్ నాయకుల సమావేశం నేడు నారాయణ పేట జిల్లా డిసిసి కార్యాలయంలో జరగనున్నట్లు నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లాక్, మండల, సీనియర్ నాయకుల సమావేశం ఉదయం 10:00 గంటలకు నారాయణపేట బ్లాక్ లోని నారాయణపేట, టౌన్, దామరగిద్ద మండలాల సమావేశం మధ్యాహ్నం 2:00 గంటలకు కోయిలకొండ బ్లాక్ లోని ధన్వాడ , మరికల్ మండలాలు సమావేశం మరికల్ మండల కేంద్రంలో సభాధ్యక్షత వహించనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ పరిశీలకులు ఎమ్మెల్సీ నారాయణ స్వామి, ఎమ్మెల్యే పీసీసీ పరిశీలకులు గణేష్ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, మంత్రి డా. వాకిటి శ్రీహరి, నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, కొడంగల్ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి, గ్రంథాలయం చైర్మన్ విజయ్ కుమార్, నారాయణపేట జిల్లాలోని దామరగిద్ద, నారాయణపేట, ధన్వాడ, మరికల్ మండలాల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, బీసీ/ ఎస్సీ, ఎస్టి, మైనార్టీ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, కిసాన్ సెల్ అధ్యక్షులు, డిసిసి కార్యవర్గ సభ్యులు, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొననున్నారు.

## బిసిలను బలికా బకరా చేస్తున్న కాంగ్రెస్ : మాజీ వైస్ చైర్మన్

**నారాయణపేట టౌన్, అక్టోబరు 12 ప్రభాతవార్త :** వెనుకబడిన తరగతుల వారికి విద్యా, ఉద్యోగాలు, రాజకీయ రిజర్వేషన్లు 42 శాతం కల్పిస్తామని అది చట్టరూపం దాల్చకుండ బిసిలను కాంగ్రెస్ ప్రభుత్వం బలికా బకరా చేస్తున్నదని నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కోర్టు కొట్టి వేయడంతో కాంగ్రెస్ అసలు రంగు బయట పడిందని అన్నారు. ఆ పార్టీకి మోసం చేయడమే అలవాటు తప్పా చిత్తశుద్ధి లేదని మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీ గతంలో మత పరమైన ఓటు రాజకీ యాలు చేస్తూ మతాల మధ్య చిచ్చు పెట్టిందని ఇప్పుడు బిసి రిజర్వేషన్ల ముసుగులో కులాల మధ్య చిచ్చు పెడుతున్నదని విమర్శించారు. కానీ బీసిల పై కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం ప్రేమ చిత్తశుద్ధి లేదని అన్నారు. కపట ప్రేమ వలకబోస్తు 42శాతం బిసి రిజర్వేషన్ల పేరుతో బిసిలను మోసం చేసిందని అన్నారు. బిసి రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి చిత్తశుద్ధి లేదని జిఓ 9ని కోర్టు కొట్టి వేయడంతో మరోసారి మోసం బయటపడిందని అన్నారు. నిజంగా బిసిలకు రిజర్వే షన్లు కల్పించాలని చిత్తశుద్ధి ఉంటే పకడ్బందీగా చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ తీర్మానం చేసి గవర్నర్‌కు పంపిన బిల్లుపై గడువు ముగియకుండా గవర్నర్ నిర్ణయం కోసం ఎదురు చూడకుండా 42 శాతం బిసి రిజర్వేషన్లను ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. అంతే కాకుండా కులగణన వివరాలు కోర్టులో ప్రవేశ పెట్టకపోవడం మోసమెనని అన్నా రు. ఎలాగో ఎవరైనా కోర్టుకు వెళతారు జిఓను కోర్టు కొట్టి వేస్తే నెపాన్ని ఇతరులపై నెట్టాలనే కాంగ్రెస్ కుట్ర స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కోర్టు కొట్టి వేయడంతో కాంగ్రెస్ బండా రం బయట పడడంతో నెపాన్ని విపక్షాలపైకి నెడుతున్నారు అని మండిపడ్డారు. ప్రజలు కాంగ్రెస్ కుటిల రాజకీయాలను తిప్పికొట్టి బుద్ధి చెప్పాలని కోరారు.


నందు నామాజీ

## డీసీసీ అధ్యక్ష పదవీ ఎన్నికల కోసం అభిప్రాయాల సేకరణ

**ఏఐసీసీ పరిశీలకులు వి.నారాయణ స్వామి**

**నారాయణపేట, అక్టోబరు 12 ప్రభాతవార్త :** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఏఐసీసీ పరిశీలకులు వి.నారాయణ స్వామి రానున్నారు. పార్టీ బలోపేతం కోసం రాష్ట్ర వ్యాప్తంగా నూతన జిల్లా అధ్యక్షుల నియామక ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ చేపట్టింది. జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తులు అభిప్రాయాలను సేకరించి పార్టీ అధిష్టానానికి నివేదిక సమర్పించనున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ సదా శివ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ సమాచారం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి, ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి పాల్గొననున్నారు. నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం వరకు సీవీఆర్ భవన్‌లో సమావేశం జరుగనుంది. ఈ సందర్భంగా నారాయణపేట మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల అభిప్రాయాలను పరిశీలకులు స్వీకరిస్తారు. పార్టీకి సేవలందిస్తున్న ప్రతి ఒక్కరు సమయానికి విచ్చేసి తమ అభిప్రాయాలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరు కానున్నారు.

## 37 ఏళ్ల ఆత్మీయ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**దామరగిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1987, 88 పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ కలయిక**

**దామరగిద్ద, అక్టోబరు 12 ప్రభాతవార్త :** దామరగిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987,88లో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 37 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కలుసుకున్నారు. కార్యక్రమానికి విద్యా బుద్ధులు నేర్పిన అధ్యాపకులను ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణ, సరస్వతి మాత చిత్రపటాలకు పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఒకరినొకరు తమ జీవిత అనుభవాలు పాఠశాల స్థాయి నాటి జ్ఞాపకాలను వేదిక నుంచి పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గురువులు మాట్లాడుతూ తమ పిల్లలకు సంస్కృతి సంప్రదాయాలను నేర్పించాలన్నారు. ఎన్ని అవరోధాలు వచ్చినా చదువు విషయంలో ఎవరు కూడా వెనకడుగు వేయవద్దన్నారు. చదివే అన్నింటికీ మూలాధారమని పేర్కొన్నారు. గురువులకి తమ శిష్యులు ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే గురువుకు అసలైన విలువ ఇచ్చినట్టు అని అభివర్ణించారు. తమ విద్యార్థులు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ నరసింహులు గౌడ్, జనార్దన్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, బి. వెంకటేశ్వర్లు, కె. మొగులప్ప, కె. శ్రీనివాస్, కె.సాయిరెడ్డి, కె. నర్సప్ప, కృష్ణయ్య గౌడ్, శంభు లింగం, దామరగిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీహెచ్ఎం సురేష్‌తో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.


పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ఎంబిబిఎస్ సాధించిన విద్యార్థులకు సన్మానం..** 1987,88లో పదోతరగతి పూర్తిచేసుకున్న దామరగిద్ద జడ్‌పిహెచ్‌ఎస్ పూర్వ విద్యార్థుల పిల్లలు మీనాక్షి,విజయలక్ష్మి,పద్మలను ఎంబిబిఎస్ సీట్లు సాధించడంతో కార్యక్రమంలో భాగంగా శాలువాతో ఘనంగా సత్కరించారు.

## బైక్ మిస్సింగ్ కేసు నమోదు

**శ్రీరంగాపూర్, అక్టోబరు 12 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన సురగౌని మహేష్ బైకు నెంబర్ ఎపి22 పి1144 ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించడం జరిగింది. వివరాల్లోకి వెళితే 810.2025 బుధవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో శ్రీరంగాపూర్ బస్టాండు సమీపాన పార్కింగ్ చేసి సుర గౌని మహేష్ తన అవసరాల నిమిత్తం వనపర్తి కి వెళ్లి తిరిగి రాత్రి 8 గంటలకు వచ్చి చూడగా అతని బైక్ కనిపించలేదు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై హిమబిందు తెలియజేయడం జరిగింది.

## పేట బందును విజయవంతం చేద్దాం

**బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్**

**నారాయణపేట టౌన్, అక్టోబరు 12 ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధతతో కూడిన రిజర్వేషన్ల సాధన కోసం బీసీ దళపతి రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు ఈనెల 14న నారాయణపేట బందుకు పిలుపునివ్వడం జరిగిందని బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా బిసి కుల, ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి తమ సత్తా చాటాలన్నారు. విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించాలని కోరారు.

## ధ్యానం సర్వరోగ నివారిణి


కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

**ధన్వాడ, అక్టోబరు 12 ప్రభాతవార్త :** ధన్వాడ మండలంలోని యన్‌యన్ నాయుడు సన్స్ ఫామ్ హౌస్ దగ్గర ఆదివారము పిరమిడ్ ధ్యాన కేంద్రం నిర్వహించారు. డా. రామకృష్ణ మాట్లాడుతూ ధ్యానం వలన సంపూర్ణ శారీరక ఆరోగ్యం, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం, పరస్పర అవగాహన, బుద్ధి కుశలత పనులలో నైపుణ్యం, సంకల్ప సిద్ధి, ఆత్మజ్ఞానం, చెడు అలవాటుల నుండి విముక్తి,మోనం ద్వారా వాక్ శుద్ధి జరుగుతుంది. సంకల్ప శక్తి పెరుగుతుంది మౌనం ద్వారా సమస్యలు అనారోగ్యము ప్రాబ్లమ్స్ ఆర్థిక ఇబ్బందులు తట్టుకునే శక్తి పెరుగుతుంది. ప్రతిరోజు ఎవరి వయసెంత ఉందో అన్ని నిమిషాలు ధ్యానం చేయాలి. క్రమం తప్పకుండా అని ఉమ్మడి జిల్లా సమన్వయ కమిటీ మెంబర్ డా. రామకృష్ణ చక్కగా వివరించారు. కార్యక్రమానికి ధన్వాడ మండలం, కొత్తకోట, వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట తదితరులు పిరమిడ్ మాస్టర్లు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


పూర్వ సమ్మేళనంలో విద్యార్థులు

**దామరగిద్ద, అక్టోబరు 12 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001, 2002 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.23 సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

## గుంతను పూడ్చిన పోలీసులు


గుంతను పూడ్చుతున్న దృశ్యం

**వెల్దండ, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** మండలంలోని కొట్ర జంక్షన్ వద్ద హైదరాబాద్-కల్వకుర్తి ప్రధాన రహదారిపై గుంత ఏర్పడటంతో తరుచుగా చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలను నివారించడం కొరకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై కురుమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం గుంతను పూడ్చి సరి చేశారు.ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఏర్పడిన వలన రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే దృష్టిలో ఉంచుకొని కాంక్రీట్ వేసి సరిచేశారు.

## చిన్నారులపై వీధి కుక్కల దాడి

**ఆందోళనకు గురైన స్థానికులు**

**ఊట్కూర్, అక్టోబరు 12 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండల కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో జరిగిన ఘటన స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. వీధి కుక్కలు అకస్మాత్తుగా చిన్నారులపై దాడి చేయడంతో పిల్లలు భయాందోళనకు గురయ్యారు. స్థానికుల సమాచారం మేరకు కాలనీలో ఆడుకుంటున్న సమయంలో ఆరుగురు చిన్నారులు వీధి కుక్కల బారిన పడ్డారు. ఈ దాడిలో కొంతమందికి గాయాలు కావడంతో తల్లిదండ్రులు వారిని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పిల్లలకు తగిన చికిత్స అందజేశారు. ప్రస్తుతం పిల్లల ఆరోగ్యం స్థిరంగా ఉన్నప్పటికీ, ఈ ఘటన పట్ల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రవి, రాకేష్, ఆటో డ్రైవర్ పల్లవరపు, ఇంకా పలువురు చిన్నారుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రతి రోజూ వీధి కుక్కలు కాలనీలో తిరుగుతూ పిల్లలను భయపెడుతున్నాయి. అధికారులు సమయానికి చర్యలు తీసుకోకపోతే పెద్ద ప్రమాదం జరుగుతుంది" అని హెచ్చరించారు. గ్రామంలో కుక్కల సంఖ్య ఎక్కువైపోవడంతో ప్రజలు రాత్రివేళ బయటకు వెళ్లడానికి భయపడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలు, సంఘ ప్రతినిధులు కలిసి స్థానిక పంచాయతీ కార్యాలయానికి వెళ్లి కుక్కల సమస్యపై ఫిర్యాదు చేశారు. సంబంధిత అధికారులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తూ వీధి కుక్కలను పట్టించుకునే చర్యలు వెంటనే తీసుకోవాలని, పిల్లల భద్రత కోసం తగిన చర్యలు అమలు చేయాలని కోరారు. అధికారులు త్వరలోనే ప్రత్యేక బృందాలను పంపించి కుక్కలను పట్టించే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## కర్ణాటక ఎమ్మెల్సీని కలిసిన మదాసి కురువ సంఘం నాయకులు

### సంఘం బలోపేతానికి కృషిపై చర్చ

**మక్తల్ టౌన్, అక్టోబరు 12 ప్రభాతవార్త :** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య తనయుడు కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్సీ యతేంద్ర ను ఆదివారం మక్తల్‌లో మదాసి కురువ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కర్ణాటక రాష్ట్రంలో రాయిచూర్ జిల్లాలో అధికారిక కార్యక్రమంలో పాల్గొని హైదరాబాద్‌కు బయలుదేరుతున్న సందర్భంగా మక్తల్ నియోజకవర్గ కేంద్రం మీదుగా వెళ్తున్న యతేంద్ర ను మక్తల్ తాలూకా మదాసి కురువ సంఘం జిల్లా అధ్యక్షుడు గంజి శరణప్ప ఆధ్వర్యంలో సంఘం సభ్యులు నాగరాజు, కె. శ్రీనివాస్ టీచర్‌లు ఎమ్మెల్సీని కలిసి తమను తాము పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా సంఘం బలోపేతం కోసం తాము చేస్తున్న కృషి గురించి యతేంద్రకు వారు వివరించారు. కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్సీ యతేంద్రను కలిసిన వారిలో ఓబులాపురం అంజప్ప, నారాయణపేట కురువ హనుమంతు, ఎల్లాలింగ, యుగేంద్ర, మక్తల్ కురవ లింగం, వినోద్ కుమార్, రంగప్ప, పులిమామిడి, గజలప్ప తదితర కులసంఘం నాయకులు ఉన్నారు.



కర్ణాటక ఎమ్మెల్సీని కలిసిన మదాసి కురువ సంఘం నాయకులు

## ఘనంగా సమాచార హక్కు చట్టం 20వ వార్షికోత్సవ వేడుకలు

### ఆర్టిఐ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన పంతిగి చిన్నయ్య

**కృష్ణ, అక్టోబరు 12 ప్రభాతవార్త :** రాష్ట్ర సమాచార హక్కు చట్టం ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, ఏటి ఆంజనేయుల ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం 2005 అమలుకు 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు నారాయణపేటలోని అంబేద్కర్ భవన్‌లో ఘనంగా నిర్వహించి కేక్ కటింగ్ చేశారు. ఈ సంధర్భంగా నూతన జిల్లా ఆర్‌టీఐ అధ్యక్షులుగా నియమితులయిన పంతిగి చిన్నయ్యకు సంస్థ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ సమాచార హక్కుచట్టం వంటి చట్టాలు ప్రజలకు ప్రభుత్వము పై జవాబు దారితనం కల్పిస్తాయని అన్నారు. అధికారులు, ఈ వేడుకల్లో పాల్గొన్న సంస్థ సభ్యులు ప్రముఖులు పాల్గొని దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, బాధ్యత మరియు ప్రజాస్వామ్యాన్ని బలపరిచే ఆర్టిఐ చట్టం యొక్క ప్రాముఖ్యత ను చర్చించారు. ఈ వార్షికోత్సవ వేడుకలో జిల్లా అధ్యక్షులు పంతిగి చిన్నయ్య, ఉపాధ్యక్షులు, జిల్లా ఇన్చార్జి ఎడ్ల కుర్మయ్య, అసెంబ్లీ ఇన్చార్జి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా నాయకులు గజలప్ప, జిల్లా అసెంబ్లీ ఇన్చార్జి గణేష్, జిల్లా సలహాదారు కె.జిందప్ప, మక్తల్ అసెంబ్లీ ఇన్చార్జి మ్యాతరి గోపాల్, ప్రముఖులు పాల్గొన్నారు.



ఆర్టిఐ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన పంతిగి చిన్నయ్య

## యువకుడి ఆత్మహత్య

**దామరగిద్ద, అక్టోబరు 12 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలంలోని మద్దెల్ బీడ్ గ్రామంలో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన బొడ్డు తిరుపతి (30) అనే యువకుడు అనే యువకుడు గత నాలుగు రోజుల కింద ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.



బొడ్డు తిరుపతి (ఫైల్)

## బీఆర్ఎస్ నేతల కబ్జా కోరల్లో కోట్ల విలువైన మున్సిపల్ స్థలాలు

**- అధికారంలో ఉండి అక్రమ పనులకు పాల్పడింది బీఆర్ఎస్ నాయకులు...**

**- మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్..**

**కల్వకుర్తి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలో పదేళ్లుగా అధికారంలో ఉండి అక్రమ పనులకు పాల్పడిన బీఆర్ఎస్ నాయకులు దొంగ పనులు చేస్తూ వారే దొంగ దొంగ అని అరుస్తున్నారని కల్వకుర్తి మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డిలు ఎద్దేవా చేశారు. కల్వకుర్తి మున్సిపాలిటీలో పదేళ్లుగా బీఆర్ఎస్ నాయకులు చేసిన చీకటి బాగోతం బయటపెడుతామన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు, ఇతర కౌన్సిలర్లు కోరల్లో కోట్ల రూపాయల విలువైన మున్సిపల్ స్థలాలు ఉన్నాయని అన్నారు. వెంచర్లలో గ్రామపంచాయతీకి ఇచ్చిన స్థలాలను సైతం కాజేసి వారి కోవర్టులకు రిజిస్ట్రేషన్ చేసి పబ్బం గడుపుకున్న ఘనత బిఆర్ఎస్ నాయకులదేనని వారు దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాలనలో అర్హులకు సంక్షేమ పథకాలు అందాయని అన్నారు. ప్రభుత్వ స్థలాలు కాపాడేందుకు ఎంతటి పోరటానికైన సిద్ధమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో కల్వకుర్తి శరవేగంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యంకు చెందిన వైఆర్ఆర్ కాంప్లెక్స్‌లో 2018 నుంచి ఇప్పటివరకు మున్సిపాలిటీకి చెల్లించాల్సిన టాక్స్ ఎందుకు చెల్లించడం లేదని, ఇది అధికార దుర్వినియోగం కాదా అని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా పట్టణంలోని ఆయన అనుచరులకు అనుమతులు లేకుండా వ్యాపార సముదాయాలను అద్దెకిచ్చి వాటి అద్దెలు వసూలు చేయడంలో నిర్లక్ష్యం వహించారని పేర్కొన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన మున్సిపల్ కమిషనర్ కోట్ల రూపాయలను దండుకొని వెళ్లిన చూస్తూ ఊరుకున్నారే తప్ప ప్రజల పక్షాన నిలబడలేదని వారు దుయ్యబట్టారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కల్వకుర్తి మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కల్వకుర్తి మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డిలు

## డిసిసి అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకోండి

### ఎఐసిసి పరిశీలకుడు నారాయణ స్వామి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 12 ప్రభాతవార్త:** జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి) కొత్త అధ్యక్షుడి ఎంపిక కోసం అభిప్రాయాలు సేకరించేందుకు మహబూబ్ నగర్ జిల్లాకు వచ్చామని ఆసక్తి గల వారు ఎవరైనా డిసిసి అధ్యక్ష పదవికి దంఖాస్తు చేసుకోవచ్చు అని ఎఐసిసి పరిశీలకుడు ఎమ్మెల్సీ శ్రీ నారాయణ స్వామి గారు తెలిపారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి మధుసూదన్ రెడ్డి తో కలిసి పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో మూడురోజుల పాటు అందుబాటులో ఉంటానని నియోజకవర్గాల వారిగా, బ్లాక్ వారిగా నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి ఈ నెల 22 న ఎఐసిసి కి నివేదిక అందిస్తామని ఆయన తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 20 వ తేదీ వరకు ఇవ్వాలని ఆయన సూచించారు. దరఖాస్తులను ప్రతి జిల్లా నుంచి 6 మంది పేర్లను ఎఐసిసి కి పంపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిసిసి అబ్జర్వర్స్ శ్రీ గణేష్, శ్రీ బెట్టు సాయి, ఉజ్మ షకీర్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, టి పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, జహీర్ అక్తర్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ సుధాకర్ రెడ్డి, జీవన్ రెడ్డి , వినోద్ కుమార్, మారేపల్లి సురేందర్ రెడ్డి, ఎన్‌పి వెంకటేష్, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వసంత, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సిజె బెనహర్, ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా, ఐఎన్‌టీయుసి రాములు యాదవ్ పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న స్వామి

# భూత్పూర్‌లో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

### - భారీ ర్యాలీ.. భారీగా పథ సంచాలన్ కార్యక్రమం

**భూత్పూర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** దేశసేవ, సేవసంరక్షణే లక్ష్యంగా, పరవావధిగా విచ్ఛిన్నం కాకుండా వందేళ్ల నిశ్చలంగా ఉంటు వస్తున్న రాష్ట్రీయ స్వయం సేవక్(ఆర్ఎస్ఎస్) వందేళ్ల (1925-2025)పూర్తి చేసుకున్న సందర్భంగా భూత్పూర్‌లో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, పథ సంకాలకులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. చేతిన కర్రలు ధరించి కార్యకర్తలు దాదాపు ఐదొందల మంది కార్యకర్తలు, సభ్యులు పథసంచాలనం చేశారు. ఈ పథసంచలనం భూత్పూర్ పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి ఆరంభమై 'జైభారత మాత' అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ బీసీ కాలనీ, భూత్పూర్ చౌరస్తా, ఇందిరానగర్ కాలనీ, పాతగేరి, శివాలయం రోడ్, అంజనేయస్వామి ఆలయం రోడ్, శ్రీశైలం రోడ్‌ల మీదుగా భారీగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ, పథసంచాలనం అనంతరం స్థానిక న్యూ ఎరా హైస్కూల్ ఆర్ఆర్ఎస్ ఘోష నిర్వహించారు. ఈ ఘోషలో పలువురు ఆర్ఎస్ఎస్ ప్రముఖ్‌లు, వక్తలు భాషించారు. ఆర్ఎస్ఎస్ వందన సమర్పణ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ వెంకటేశ్, బీజేపీ నాయకులు సుదర్శన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, హరినాథ్‌గౌడ్‌లతో పాటు బీఆర్ఎస్ నుంచి తూము శ్రీనివాస్‌రెడ్డి, టి మురళిధర్‌గౌడ్, హిందూత్వ పార్టీల సభ్యులు, వివిధ పార్టీల ఆర్ఎస్ఎస్ అభిమానులు పాల్గొన్నారు.



శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా భూత్పూర్ పట్టణంలో పథ సంచాలన్ నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, సేవకులు



పథసంచాలనం, ఘోష నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్ నాయకులు, కార్యకర్తలు

## గ్రామ అభివృద్ధి చేయూత కోసం గ్రామస్థుల పడిగాపులు

### గ్రామ రాజకీయ పెద్దల జేబుల్లోకి చేరాయన్న, అనుమానాలు

**మహబూబ్‌నగర్, అక్టోబరు 12 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కాకర్జాల గ్రామంలో గత ఏడాది ఏర్పాటు చేయబడ్డ మనోహర్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ, తమ సంస్థ ఏర్పాటుకు గ్రామంలో అనుమతి ఇస్తే ,గ్రామ అభివృద్ధి కోసం ఇస్తానని చెప్పిన రూ.25 లక్షల ఆర్థిక సహాయం కోసం గ్రామ ప్రజలు ఎన్నాళ్లగానో ఎదురు చూస్తున్నారు. కాలుష్య కారక సంస్థ మన గ్రామంలో వద్దు అని అప్పట్లో గ్రామస్తులు వ్యతిరేకించినా, అప్పటి గ్రామ పెద్దలు ముందుకొచ్చి, సంస్థ ఏర్పాటుకు సహకరిస్తే ,గ్రామం అభివృద్ధికి ఆర్థిక సహాయం లభిస్తుందని, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని ఎన్నో ఆశలు రేపారు. నేటి వరకూ ఆ కంపెనీ నుండి 1 రూపాయి సహాయం కూడా గ్రామ పంచాయతీకి రాలేదని గ్రామస్తులు, వాపోతున్నారు. మరి ఆ కంపెనీ యాజమాన్యం నిజంగానే ఆ డబ్బు ఇవ్వలేదా లేక కాకర్జాల గ్రామం అంటే అంతా మేమే అని వ్యవహరించిన అప్పటి గ్రామ పెద్దల జేబుల్లోకి చేరిందా అన్న సందేహాలు గ్రామ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడ్డాయి కాబట్టి, ఇప్పట్లో గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ ఆర్థిక సహాయం అందటం కష్టం. గతంలో చేసిన వాగ్దానం ప్రకారం కంపెనీ యాజమాన్యం ఇస్తానన్న 25 లక్షలు చెల్లిస్తే మన గ్రామ అభివృద్ధికి ఏ ఒక్క వ్యక్తి ఇవ్వాల్సిన అవసరం లేదు అని గ్రామ యువత అభిప్రాయ పడుతున్నారు. తమ సామాజిక బాధ్యత లో భాగంగా కంపెనీలు ప్రతి గ్రామానికి ఎంతో కొంత చెల్లిస్తారు. అది ఏ ఒక్క వ్యక్తి సొత్తు కాదని కంపెనీల నుండి లక్షలు వసూలు చేసి, చారానా ఖర్చుచేసి, బారానా జేబులో వేసుకున్నారా అన్న సందేహం గ్రామస్తులు వ్యక్త పరుస్తున్నారు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందాన ఊరి పేరు చెప్పి గతం లో మణిసార్థక్ బయోటెక్ సంస్థ నుండి, మల్లెమాల పౌల్ట్రీ పరిశ్రమ నుంచి వసూలు చేసిన డబ్బు అంతా పెద్దల జేబుల్లోకి వెళ్ళిందన్న విషయం ఇప్పుడు గ్రామంలో చర్చ నీయాంశంగా మారింది. ఇప్పుడు కంపెనీ యాజమాన్యం మీద ఒత్తిడి తెచ్చి, గ్రామ అభివృద్ధికి ఇస్తానన్న ఆర్థిక సహాయం తీసుకోవాల్సిన సమయం వచ్చింది అని ప్రజలు అనుకుంటున్నారు.



మనోహర్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ

## సాక్షి గణపతి ఆలయ ఆవరణలో షెడ్ నిర్మాణానికి బీజేపీ నేత భూమిపూజ



అమిస్తాపూర్ శ్రీసాక్షి గణపతి ఆవరణలో షెడ్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహిస్తున్న బీజేపీ నేత కెంద్యాల శ్రీను

**భూత్పూర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ పరిధిలోని అమిస్తాపూర్‌లో వెలసిన శ్రీసాక్షి గణపతి ఆవరణలో భక్తులు, అయ్యప్ప స్వాముల సౌకర్యార్థంలో మండల బీజేపీ నేత కెంద్యాల శ్రీనివాసులు(ఐదిండ్ల శ్రీను) తన సొంత ఖర్చుతో షెడ్ నిర్మాణం కోసం ఆదివారం భూమి పూజ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎండి ఫారూక్‌తో పాటు అయ్యప్పస్వాములు గోనెల నాగరాజు ఇతర స్వాములు పాల్గొన్నారు.

## హాస్టల్ వార్డెన్‌కు మెమో జారీ

మొదటి పేజీ తరువాయి భాగం..



ఆహారాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

గృహంను ఆయన తనిఖీ చేశారు. వసతి గృహాలు టిఫిన్ చేస్తున్న విద్యార్థులతో మాట్లాడారు. టిఫిన్‌లో చట్నీలో నీరు ఎక్కువ వేసి పలుచగా చేయడంతో హాస్టల్ వార్డెన్‌కు మెమో జారీ చేయాలని షెడ్యూల్డ్ కులాలాల అభివృద్ధి అధికారిణి ని ఆదేశించారు. జడ్చర్లలో బాలికల మినీ గురుకులం తనిఖీ జడ్చర్ల లో బాలికల మినీ గురుకులాన్ని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తనిఖీ చేశారు. విద్యార్థుల కు ప్రతి రోజు ఉపయోగించే నిత్యావసర సరకులను, కూరగాయలు, వంట గదిని పరిశీలించారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : ఏఎస్పై

**నారాయణపేట టౌన్, అక్టోబరు 12 ప్రభాతవార్త :** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఏ ఎస్సై ఆంజనేయులు అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రం సింగారం చౌరస్తాలో నారాయణపేట పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించి సరియైన పత్రాలు లేని వాహనాలకు 36 కేసులకు గాను రూ.18,500ల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించడం వల్ల ప్రమాదాల తగ్గుతాయని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు సరైన పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో తప్పకుండా హెల్మెట్, సిట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. మితిమీరిన వేగంతో వాహనాలను నడపరాదు అని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదు, వాహనాలకు సంబంధించిన ఆర్సి, లైసెన్స్ ఇన్సురెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించి పోలీసు వారికి సహకరించాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కి సమాచారం ఇవ్వాలని కోరారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

## బాలానగర్‌లో కార్డన్ అండ్ సెర్చ్

### సరియైన పత్రాలు లేని 30 బైకులు, 6 ఆటో రిక్షాలు స్వాధీనం

**బాలానగర్, అక్టోబరు 12 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రంలో ఆదివారం ఉదయం జిల్లా ఎస్పీ డి జానకి ఆదేశాల మేరకు, డిఎస్పి రమణారెడ్డి ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి ఇంట్లో వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలించారు. మండల కేంద్రంలోని అనుమానాస్పద వ్యక్తుల గుర్తింపు కార్డులను పరిశీలించి ధ్రువీకరించారు. రిజిస్ట్రేషన్ పత్రాలు లేని వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వాహనదారులకు వాహనాల వాడకాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ యొక్క వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు పొంది కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులే బాధ్యత వహించాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వ్యక్తులు రూము అద్దెకు కావాలని అడిగితే, వారి వద్ద ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డును పరిశీలించాలన్నారు. అపరిచిత వ్యక్తులకు రూములను అద్దెకివ్వకూడదన్నారు. పెండింగ్ చలాన్‌లను చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు నాగార్జున గౌడ్, కమలాకర్, శ్రీనివాస్, ఎస్సైలు లెనిన్, కృష్ణదేవ, శివానంద, శివ, నాగేశ్వర్ నాయుడు, ఏఎస్ఐ సుజ్ఞానం, సురేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



కార్డెన్ సెర్చ్ నిర్వహించి మాట్లాడుతున్న పోలీసులు

## పోలియో మహమ్మారిని నిర్మూలిద్దాం..

మొదటి పేజీ తరువాయి భాగం..

భాగస్వాములవుతారని తెలిపారు. పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలించబడిన దేశంగా రూపుదిద్దుకోవడంలో ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని కోరారు. పిల్లల భవిష్యత్తుకు పోలియో చుక్కలు తప్పనిసరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కేఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా, సురేందర్ రెడ్డి, శ్రీనివాసరావు, మాజీ ఎంపీ అనిత విజయ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానయ్య, శివలింగం, గాజుల శీను, విజయ్ రాథోడ్, రామకృష్ణ, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డ్రాయింగ్ ఆఫీసర్ డాక్టర్ మైమున, వైద్యాధికారి మంజులాదేవి, సిహెచ్‌ఓం విజయలక్ష్మి, హెచ్ఈఓం తిరుపతిరెడ్డి, డిపిఎంఓ చంద్రశేఖర్ రెడ్డి, రవికుమార్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ డిఏలు, బిల్లులు మంజూరు చేయాలి

### నూతన పిఆర్సి కమిటీ రిపోర్టును వెంటనే ప్రకటించాలి

### టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశం డిమాండ్

**మహబూబ్ నగర్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ , ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న 5 డిఏలను, ఈ కుబేర్‌లో మూలుగుతున్న పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని, నూతన వేతన సవరణ కమిటీ (పిఆర్సి) రిపోర్టును వెంటనే ప్రకటించి అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కే.రవికుమార్, ప్రధాన కార్యదర్శి యన్.వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో టీఎస్ యుటిఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కె. రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రవికుమార్, యన్.వెంకటేష్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఐదు విడతల కరువు భత్యం (డిఎల)ను వెంటనే ప్రకటించాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్స్ కి సంబంధించిన బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ,ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులైన జిపిఎఫ్ లోన్స్, పార్ట్ ఫైనల్స్, టీఎస్జిఎల్ఐ, సరెండర్ బిల్లులు, మెడికల్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, పర్యవేక్షణాధికారి పోస్టులైన డీఈవో, డిప్యూటీ డిఇఓ, ఎంఈఓ పోస్టులను వెంటనే మంజూరు చేసి ఖాళీలను భర్తీచేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలో వర్క్ అడ్జస్ట్మెంట్ లో వివిధ మండలాల్లో నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది ఎంఈఓలు వారి ఇష్టానుసారంగా ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు కేటాయించారని వీటిని సవరించి సక్రమంగా వర్క్ అడ్జస్ట్మెంట్ ను చేపట్టాలని, జిల్లాలో చేపట్టిన ఇంటింటి కుటుంబ సర్వే డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు యన్. కిష్టయ్య మాట్లాడుతూ ఇటీవల పదోన్నతుల్లో మిగిలిపోయిన లెఫ్ట్ ఓవర్ ఖాళీలలో పదోన్నతులు కల్పించాలని, ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు ఇవ్వాలని, గురుకుల పాఠశాలల టైం టేబుల్ ను సవరించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు కనీస వేతనాన్ని పెంచాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో (010) పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, వంట కార్మికుల మధ్యాహ్నం భోజన బిల్లులను తక్షణమే చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పి.ఉమాదేవి, జిల్లా కోశాధికారి వి భాస్కర్, జిల్లా కార్యదర్శులు వేణుగోపాల్, డి అజయ్, ఎం మన్యం, హేమంత్ కుమార్, సుదర్శన్, జయంతి, అర్చన, శివరాజ్ కుటుంబ సంక్షేమ నిధి రాష్ట్ర కౌన్సిలర్ ఎం. శ్రీనివాసులు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రయ్య, ఎస్ వెంకటయ్య, జి.నరేష్, అక్తర్ హుస్సేన్, రమేష్, సి.రాములు, ఏ.నరేష్, చిన్నయ్య, శంకర్ నాయక్, కన్నయ్య, గంట శ్రీను, బోరు కృష్ణయ్య జిల్లా కమిటీ సభ్యులు కృష్ణయ్య, వేణుగోపాల్ వర్మ, కథలయ్య, శ్రీనివాస్ ఆర్య, సాయన్న, ఎల్లప్ప, రవీంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న నాయకులు

## ఆటో... ప్రయాణం ఎటో...

మొదటి పేజీ తరువాయి భాగం..

దేవరకద్ర, అక్టోబరు 12 ప్రభాతవార్త: కాలేజ్ విద్యార్థులు, వ్యవసాయ పనులకు వెళ్తున్న మహిళ కూలీలు, ఆటోలో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. సమయానికి ఆర్టీసీ బస్సులు దొరకకా ఇలా ప్రవేట్ వాహనాలకు ఆశ్రయిస్తున్నారు. దేవరకద్ర, కౌకుంట్ల జిన్నాల, డోకూర్, గోపన్ పల్లి, వెళ్లే మార్గాలలో ఆటోలో కూలీలను, విద్యార్థులను, పరిమితికి మించి ఎక్కిస్తున్నారు. ఈ దారుల్లో లారీలు, ఇతర భారీ వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో పట్టు తప్పితే ప్రయాణికుల ప్రాణాలకు ప్రమాదకరం. ఇప్పటికైనా ప్రయాణికులు తమ క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వండి.



పరిమితికి మించి ప్రయాణిస్తున్న ప్రయాణికులు



## సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

: ఏవో పూజ

**హుస్నాబాద్ రూరల్/ హుస్నాబాద్ టౌన్, అక్టోబరు 12, ప్రభాతవార్త**
రైతులు సబ్సిడి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ మండల వ్యవసాయ శాఖ అధికారి వేల్పుల పూజ అన్నారు. అదివారం రోజున విడుదల చేసిన ప్రకటనలో జాతీయ ఆహార భద్రత, పోషణ మిషన్ పథకంలో భాగంగా 2025 యాసంగి సీజన్‌కు సంబందించి సబ్సిడిపై మొక్కజొన్న విత్తనాలను జిల్లా వ్యవసాయ శాఖ మండలానికి కేటాయించినట్లు వివరించారు. జాతీయ విత్తన సంస్థ ద్వార విడుదలైన ఎన్ఎస్‌సి సిటి 4260 రకమైన 4కిలోల బ్యాగు పూర్తి ధర రూ 1380 కాగా రైతులకు 980 రూపాయలకే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. విత్తనాలను పొందేందుకు రైతులు భూమి పాస్ పుస్తకం, ఆధార్ జిరాక్సులతో తమ క్లష్టర్‌లకు సంబందించిన వ్యవసాయ విస్థిరణ అధికారులను సంప్రదించాలన్నారు.

## 108 వాహనంలో ప్రసవించిన మహిళ

**చౌటకూరు, అక్టోబరు 12, ప్రభాతవార్త:** 108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవించిన సంఘటన ఆదివారం మండల పరిధిలోని బొమ్మారెడ్డిగూడెంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బొమ్మరాజు జ్యోతి పురటి నొప్పులతో ప్రసవ వేదన పడుతుండటంతో గ్రామానికి తెల్లవారు జాము 108 అంబులెన్స్‌లో జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో గ్రామం నుంచి కొద్ది దూరం రాగానే పురటి నొప్పులు అధికం కావడంతో అంబులెన్స్ సిబ్బంది వాహనంలోనే పురుడు పోయగా మగ బిడ్డకు తల్లి జన్మనిచ్చింది. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని, మెరుగైన వైద్యం కొరకు తల్లి బిడ్డలను జోగిపేట ఏరియా ఆసుపత్రికి తరలించామని ఈఎంటి ప్రవీణ్‌రెడ్డి, ఫైలెట్ సంతప్‌లు తెలిపారు. గ్రామస్థులు ప్రవీన్‌రెడ్డిని, సంతప్‌ను అభినందించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జండా ఎగరేస్తాం

- ప్రజా సేవ చేసేందుకే రాజకీయ అరగ్రేటం చేశా

-బిజెపి యువ నాయకురాలు చంటి దేవిక

**చౌటకూరు, అక్టోబరు 12, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జండాను ఎగరేస్తామని బిజెపి జిల్లా యువ నాయకురాలు చంటి దేవిక అన్నారు. ఆదివారం మండలంలోని కోర్పోలులో నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమంలో బిజెపి నాయకులు,న్యాయవాది చంటి ప్రభుతో కాలిసి చిన్నారులకు చంటి దేవిక పల్స్ పోలియో చుక్కలు వేశారు. మండల కేంద్రమైన చౌటకూరులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో చంటి దేవిక మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి బిజెపిని బలోపేతం చేస్తామన్నారు. 10ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో అవినతి రాజ్యమేలిందన్నారు. కాంగ్రెస్ 6 గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను వంచిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సేవ చేసేందుకే రాజకీయ అరగ్రేటం చేశానన్నారు. రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్, కాంగ్రెస్ పాలన చూసి విసుగు చెందారని, రానున్నంది బిజెపి ప్రభుత్వం అన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్ష, కార్యదర్శులు నీరుడి ప్రవీణ్‌కుమార్ ముదిరాజ్, ప్రవీణ్‌రెడ్డి, నాయకులు పల్లె ప్రభు కుమార్, పుట్టి మోహన్, చందాపురం ముకుందం, దేవవేందర్, మహేష్, చాకలి రాజు, సత్యనారాయణ, చంద్రయ్య, గీత పాల్గొన్నారు.

## చెరువులో కుళ్లిపోయిన శవం

**నిజాంపేట్ ,ప్రభాత వార్త, అక్టోబరు12:** నిజాంపేట్ మండలంలోని కుబేలం చెరువులో ఆదివారం ఉదయం జాలర్లు చేపల వేటకు వెళ్లారని స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో చెరువులో ఓ కుళ్లిపోయిన స్థితిలో శవం కనిపించిందని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు ఆంజనేయులు(35)గా గుర్తించామని, అతడి తండ్రి శ్రీరాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సన్మానం అందుకున్న మఠం భాగ్యలక్ష్మి

సిర్గాపూర్, అక్టోబరు 12, ప్రభాతవార్త: 2025 నీట్‌లో 406 మార్కులు సాధించి అదిలాబాద్ రీమ్స్‌లో ఎంబిబిఎస్ విద్యను అందుకునేందుకు అర్హత సాధించిన మఠం భాగ్యలక్ష్మిని ఆదివారం ఘనంగా సన్మానించారు. వీర శైవ జంగమ సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్, ఇంచార్జి హెచ్ఎం లక్ష్మణ్, హిందీ పండిత్ మఠం శివకుమార్, బోరంచ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరణం మహేశ్వర్‌రావు, సంజీవరావు పేట జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు మఠం శివకుమార్, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

**జహీరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** రోడ్డు పక్కలో అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి పట్టణంలో చోటు చేసుకుంది. పట్టణ ఎస్ఐ ఎం వినయ్‌కుమార్ కథనం ప్రకారం... పట్టణ సమీపంలోని భరత్ నగర్ కాలనీకి చెందిన సంగం అనిల్‌గౌడ్ (37) మేస్త్రీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడన్నారు. శుక్రవారం నిత్యం లాగే ఉదయం ఇంటి నుంచి వెల్లిన అనిల్‌గౌడ్ రాత్రికి ఇంటికి రాకపోయే సరికి అనిల్‌గౌడ్ భార్య సంగం సిరిత భర్త ఆచూకి కోసం వేతికినా ప్రయోజనం లేకుండా పోయింది. అయితే రాత్రి 11 గంటల ప్రాంతంలో పట్టణ సమీపంలోని రేణుక ఎల్లమ్మ వైన్స్ పక్కన పడి ఉన్నట్లు సమాచారం అందుకున్న భార్య సరిత సంఘటన స్థలానికి చేరుకుని భర్తను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి అప్పటికే అనిల్‌గౌడ్ మృతి చెందినట్లు డాక్టర్ ధృవీకరించారు. అనిల్‌గౌడ్ భార్య సంగం సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## సంఘటన్ సృజన్ అభియాన్‌ని విజయవంతం చేయండి

**సదాశివపేట,అక్టోబర్ 12 (ప్రభాతవార్త):**
సోమవారంనాడు పెద్ద పూర్ లో జరుగనున్న సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని సదాశివపేట బ్లాక్, మరియు పట్టణ అధ్యక్షులు కోరారు. మధ్యాహ్నం 2 గంటలకు సదాశివపేట బ్లాక్ పరిధిలోని సదాశివపేట పట్టణము, సదాశివపేట మండలం, కొండాపూర్ మండలం లోని అన్ని గ్రామాల మరియు వార్డుల గ్రామ అధ్యక్షులు, వార్డు ఇన్చార్జిలు, మాజీ వార్డ్ కౌన్సిలర్లు, ప్రస్తుతం పోటీ చేయాలనుకునేవారు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, సర్పంచులు ముఖ్య నాయకులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ కోఆర్డినేటర్ సజరితా , టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జయప్రకాశ్ రెడ్డి,టీజేఐసీ చైర్మన్ శ్రీమతి శ్రీ నిర్మల జయప్రకాశ్ రెడ్డి విచ్చేయుచున్నారున్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న బిజెపి నాయకులు



**గజ్వేల్ టౌన్, అక్టోబరు 12 (ప్రభాతవార్త):**
వరంగల్‌లోని శ్రీ భద్రకాళి అమ్మవారిని ఆదివారం గజ్వేల్ బిజెపి నాయకులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్, బిజెపి రాష్ట్ర ఐటి సెల్ కన్వీనర్ ఏర్పుల వెంకటరమణ, నత్తి మల్లేష్, మనోహరాబాద్ మండల అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, బోస్, బిజెపి గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్, మండల ప్రధాన కార్యదర్శి బారు అరవింద్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ముగిసిన ఇర్ఫాని దర్గా ఉర్సు ఉత్సవాలు

**సంగారెడ్డి మున్సిపాలిటీ అక్టోబర్ 12, ప్రభాతవార్త :**
సంగారెడ్డి పట్టణ శివారులోని హజ్రత్ మోలానా అల్ హజ్ హబీబ్ అహ్మద్ బిన్ ఒమర్ అల్ మారూఫ్ హబీబ్ ఇర్ఫాన్ అలీ షా బంద నవాజి (ఇర్ఫాని దర్గా) 23వ ఉర్సు ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. రెండు రోజులపాటు జరిగిన ఈ ఉర్సు ఉత్సవాలలో గంధం ఊరేగింపు, గంధారాధన, ఆల్ ఇండియా ముషాయిరా, దీపారాధన, ఖవ్వాలి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాలలో వివిధ దర్గాల పీఠాధిపతులు హాజరు అయ్యారనిప్రీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ తెలిపారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి పర్యటన

**కొమురవెల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :**మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఈనెల 13న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పర్యటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారని మండల ఐకెపి ఎపిఎం చంద్రం ఆదివారం తెలిపారు. మండల పరిధిలోని ఐనాపూర్‌లో 10.30కి, కొమురవెల్లిలో 11 గంటలకు, కిష్టంపేటలో 11.30కి, మర్రిముచ్చాలలో 12 గంటలకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న మద్దతూ ధరను పొందాలని కోరారు.

## అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట పడేనా...!?

...యథేచ్ఛగా సాగుతున్న అక్రమ ఇసుక రవాణా
... పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
... అక్రమ ఇసుక రవాణా విషయంలో రాజకీయ నాయకుల హస్తం

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 12, ప్రభాతవార్త**
ఇసుక అక్రమ రవాణా నేరం అని, శిక్షార్హం అని తెలిసినా కొందరు అక్రమార్కులు వెనకడుగు వేయడం లేదు. చెరువులు, కుంటలు, వాగులు, వంకలు అనే తేడా లేకుండా వారి ఇష్టానుసారంగా తవ్వకాలు సాగిస్తూ కోట్ల రూపాయలు దండుకుంటున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిన అధికారులు అటు వైపు కన్నెత్తి చూడకపోవడంతో వారు ఆడిందే ఆట, పాడిందే పాటలా సాగుతోంది. అయితే ఈ అక్రమ రవాణా చేస్తున్న అక్రమవార్కులు నిబందనల ప్రకారం ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకోవడంతో పాటు డిడిలు చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వానికి చెల్లించాల్సిన డిడి సొమ్మును ఎగ్గొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునేందుకు ఇసుకను ఫ్రీగా పంపిణీ చేస్తుండడంతో దీనిని ఆసరాగా చేసుకున్న అక్రమార్కులు ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇసుక పంపిణీ చేసే అనుమతి పత్రాలను చూపిస్తూ రూ 2500ల నుండి 3వేలకు విక్రయించాల్సిన ఇసుకను రూ 6 నుండి పది వేలకు విక్రయిస్తూ లక్షలాధి రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంతో పాటు సామాన్యులను నిలువు దోపిడికి గురి చేస్తున్నారు. ఈ విషయంలో సంబందిత శాఖల అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని



పందిల్లలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్ దృశ్యం (ఫైల్‌ఫోటో)

లోతుగా తెలుసుకునే ప్రయత్నం చేస్తే ఈ దందాలో అధికార పార్టీకి చెందిన నాయకులతో పాటు బిఆర్ఎస్ పార్టీతో పాటు ఆయా పార్టీలకు చెందిన పేరు మోసిన లీడర్లు అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారని స్పష్టంగా అర్థమౌతుంది. ఏది ఏమైనా అధికారులు ఈ విషయంలో కఠినంగా వ్యవహరించడంతో పాటు ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే ఇప్పటికైనా అధికారులు అక్రమార్కులపై ఉక్కుపాదం పోపుతారా లేదా అనే విషయంలో వేచి చూడాల్సిన

## సిద్దాపూర్ రోడ్‌సెంటర్ లైటింగ్ ఏర్పాటులో అవకతవకలు



సెంటర్‌లైటింగ్ కోసం ఏర్పాటు చేసిన ఊడి బయటకు వచ్చిన సిమెంట్ బెడ్డ

**సదాశివపేట,అక్టోబర్12(ప్రభాతవార్త):**
పొడవాటి విద్యుత్ స్తంభాల కోసం ఏర్పాటుచేసిన సిమెంట్ బెడ్డ నాణ్యత లోపించింది. కనీసం మీటర్ లోతు లేకుండా సిమెంట్ బెడ్ ఏర్పాటు చేశారు. చిన్నపాటి ప్రమాదానికి సిమెంట్ బెడ్డ బయటకు వచ్చింది. నాణ్యతలేని స్టీల్, సిమెంట్ వాడి వాటర్ క్యూరింగ్ చేయకుండా వదిలి పెట్టారు. అధికారుల నిరక్ష్య పర్యవేక్షణ కొట్టొచ్చినట్టు కన్పిస్తోంది. చాలా పనులలో అవినీతి జరుగుతున్నట్లు ఆరోపణలు వున్నాయి. కాంట్రాక్టర్ అధికారులు కుమ్మకవుతున్నారని పనుల నాణ్యతను పర్యవేక్షించాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## జహీరాబాద్‌లో హరే కృష్ణ మందిర నిర్మాణం

-హరే కృష్ణ మూమెంట్ ప్రతినిధి విభూషన్ ప్రభుజీ

**జహీరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలో అక్షయ పాత్ర భవనం, హరే కృష్ణ మందిరాల నిర్మాణాలను ప్రారంభించనున్నట్లు సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ మమెంట్ ప్రతినిధి విభూషణ్ ప్రభుజీ వెల్లడించారు. నిర్మాణాల కొరకు అనువైన స్థలం (2 ఎకరాలు) కోసం తమ బృంధం శోధిస్తోందన్నారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో పట్టణంలోని హనుమాన్ మందిరం ప్రాంగణంలో ఆదివారం 176వ నగర సంకీర్తన కనుల విందుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సత్సంగ్ సభలో విభూషణ్ ప్రభుజీ మాట్లాడుతూ అక్షయ పాత్ర ద్వార దేశ వ్యాప్తంగా అనాథలకు ఉచితంగా భోజనం, పేద ప్రజలకు 5 రూపాయలకే రుచికరమైన భోజనం అందిస్తుండటంతో పాటు, ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్నం భోజనం సరఫరా చేస్తున్నట్లు గుర్తు చేశారు. జహీరాబాద్ ప్రాంతంలో గత మూడు సంవత్సరాలుగా హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన చేపడుతూ అనతి కాలంలోనే ప్రఖ్యాతి చెందిందని కొనియాడారు. ఒక గంట వ్యవధిలోనే లక్ష మందికి భోజన సదుపాయం కల్పించగలిగే సామర్థ్యం అక్షయ పాత్రకు ఉందన్నారు. హనుమాన్ మందిరంలో దామోదర్ మాసంను పురష్కరించుకుని దీపారాదన చేశారు. ఈ నెల 7 నుంచి నవంబరు 5వ తారీఖు వరకు ప్రతి నిత్యం సాయంత్రం 7 గంటలకు ఆలయంలో దీపారాధన కొనసాగుతుందని, కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని జయప్రదం చేయాలని సూచించారు.

**-హుగ్గెల్లిలో 141వ సంకీర్తన...**
జహీరాబాద్ మండల పరిధిలోని హుగ్గెల్లిలో ఆదివారం 141వ పల్లె సంకీర్తన అట్టహాసంగా నిర్వహించారు. గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం నుంచి పల్లె సంకీర్తన ప్రారంభం అయి గ్రామంలోని పురవీధుల గుండా శోభాయాత్ర భక్తి శ్రద్దలతో సాగిందది.


## విజయవంతమైన పల్స్ పోలియో



ఎల్ఐజి కాలనీలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కార్పోరేటర్

**రామచంద్రాపురం, అక్టోబరు 12, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పోరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డి చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేశారు. 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేసి పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి సల్పాలని కార్పోరేటర్ వివరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది డాక్టర్ అఖిల, సిస్టర్ నిర్మల, ఎల్ఐజీ కాలనీ అధ్యక్షులు యాదగిరిరెడ్డి, డైరెక్టర్ లక్ష్మణ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**-రామచంద్రాపురంలో ..**
**రామచంద్రాపురం, అక్టోబరు 12, ప్రభాతవార్త:** 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు విధిగా రెండు చుక్కల పోలియో



చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి

చుక్కలు వేయించాలని బిజెపి పట్టభద్రులు ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డిలు సూచించారు. ఆదివారం రామచంద్రా పురంలో ఏర్పాటు చేసిన పోలియో కార్యక్రమాన్ని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**జహీరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైందని వైద్య అధికారులు పేర్కొన్నారు. జహీరాబాద్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. సోమవారం, మంగళవారం ఆయా గ్రామాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి చేరుకుని చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని వైద్యులు పేర్కొన్నారు. గోపన్‌పల్లి సబ్ సెంటర్‌లో జరిగిన పల్స్‌పోలియో కార్యక్రమంలో ఏఎన్ఎం బి హేమమాలిని, అంగన్‌వాడి టీచర్ సులోచన, ఆశా వర్కర్‌లు శోభ, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

### సిర్గాపూర్‌లో

**సిర్గాపూర్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌తో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండలంలో 2 రూట్లలో రెండు బృంధాలు 20 బూత్‌లతో పోలియో చుక్కలు వేశారు. అంతర్గా రూట్‌లో ఎంపిహెచ్ఓ చంద్రశేఖర్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మార్డిలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ సోహెబ్ చిన్నారులకు చుక్కలు వేశారు. 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని ఎంపిహెచ్ఏ రామచందర్,ఎఎన్ఎం పుష్పలతలు పిలుపు నిచ్చారు



గోపన్‌పల్లి సబ్ సెంటర్‌లో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న వైద్య సిబ్బంది

కంది పి-1: కందిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ సాయి శంకర్

కందిలో చిన్నారులకు పోలియో చుక్కలు
కంది, అక్టోబరు 12, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కందిలో చిన్నారులకు (0 నుంచి 5 ఏండ్ల చిన్నారులకు) ఆదివారం ఆసుపత్రిక వైద్యుల ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేశారు. 5 సంవత్సరాల వయసు లోపు చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేయించాలని డాక్టర్ సాయిశంకర్ సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు, ఆశా వర్కర్లు రంజిత్, బాలాజీరెడ్డి, శోభారాణి, సబిత, సుమలత, రాములు తదితరులు పాల్గొన్నారు.

**నారాయణఖేడ్‌లో...**
**నారాయణఖేడ్, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** పల్స్ పోలియో కార్యక్రమం నారాయణఖేడ్ పట్టణములో వాసవి క్లబ్ రాజీవ్ చౌక్ దగ్గర మరియు లైన్స్ క్లబ్ పోస్ట్ ఆఫీస్ దగ్గర డిప్యూటి డీఎంహెచ్ఓ డా.సంధ్యారాణి, ఎస్ఐ శ్రీశైలం లు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఆర్య వైశ్య సంఘము అధ్యక్షులు మాణిక్ ప్రభు, వాసవి క్లబ్ అధ్యక్షులు సాయిబాబా, పట్టణ అధ్యక్షులు దారము కృష్ణ మూర్తి, అదేవిదంగా లైన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్, జోన్ చైర్మన్ రాజుకుమార్, మొదలగు వారు పాల్గొన్నారు. అనంతరం వెంకటాపూర్ చౌరస్తా దగ్గర మరియు జుకల్ తండా దర్గా దగ్గర వలస వచ్చిన వారికీ చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తరని, ఎంపీహెచ్ఈఓ బాలియనాయక్, హెల్త్ సూపర్‌వైజర్ కిరణ్ సుజాత, హెల్త్ అసిస్టెంట్స్ జట్ల. భాస్కర్, పరుశరామ్, రాథోడ్, ఏఎన్ఎంలు సత్యమని, గంగామణి, అంగన్వాడీ టీచర్స్ నాగేశ్వరి, స్వరూప, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బిసిలకు ద్రోహం చేస్తున్న పాలక పార్టీలను ఓడించి బహుజనులను గెలిపిద్దాం

బ్లూ ఇండియా పార్టీ దుబ్బాక నియోజకవర్గ నాయకులు

**దుబ్బాక, అక్టోబర్ 12, ప్రభాతవార్త :**
బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పిస్తామని, కుల గణన చెప్పడతామని ప్రకటించిన కాంగ్రెస్ బీసీల జనాభాను తగ్గించి, జీవోను విడుదల చేసి, అదే జీవోను రెడ్డిల ద్వారా హైకోర్టులో కొట్టి వేసే విధంగా కుట్రను పన్నిందని బొంగు ప్రసాద్ గౌడ్ బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షులు అన్నారు. ఆదివారం దుబ్బాక పట్టణ కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద పార్టీ బీసీ రిజర్వేషన్ లను అమలు చేయాలనే పోస్టర్ను ఆవిష్కరణచేయడం జరిగింది. ఈ సందర్భంగా బొంగు ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ హరిబరిగా జీవోను విడుదల చేసి బీసీలకు నమ్మక ద్రోహన్ని తల పెట్టారు. జీవోనివ్వమన్న బిజెపి, గవర్నర్ వద్ద ఆర్డినెన్స్‌ను అట్టిపెట్టించింది.టిఆర్ఎస్ పార్టీ ఇప్పటివరకు బీసీల కోసం ప్రత్యేకమైన ఆందోళనగానీ, ఉద్యమం గాని చేపట్టలేదు. వామపక్షాలు కూడా బలమైన ఉద్యమం చేపట్టలేదు. ఇప్పటి వరకు బీసీ సమస్యపైనా ఎలాంటి ప్రకటన కార్యక్రమం చేయలేదు. మొత్తంగా చూసిన అన్ని పాలకవర్గాల ఎంపీ, ఎమ్మెల్యేలు అందరూ కలిసి కుట్రపన్ని బీసీలకు ద్రోహం తలపెట్టారు. ఈ ద్రోహాన్ని తలపెట్టిన వాళ్ళని ఎండగట్టడానికి బీసీ ప్రజలందరూ సిద్ధం కావాల్సిన అవసరం ఉన్నదని కోరుతున్నాం. అగ్రకుల పాలకుల మీద ఆధారపడకుండా, దళారీ బీసీ నేతలపట్ల జాగ్రత్త పడుతూ ఒక బలమైన గులంగిరిలేని స్వతంత్ర బీసీ ఉద్యమ నిర్మాణం చేయాల్సిన అవసరం ఉన్నదని బీసీలకు వివిధ ప్రజాసంఘాలను కోరుతున్నమన్నారు. ఈ ఉద్యమంలో బీసీలతో పాటు, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీలు, ఆడావాళ్ళు అందరూ రిజర్వేషన్ల పెంపుదలకోసం ఉద్యమించాల్సి ఉందన్నారు.రేపు బీసీలు అందరూ కలిసి ఇచ్చిన బందు పిలుపుని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి కమ్మెట భూపాల్, దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి మధు భూంపల్లి,రాష్ట్ర అధికార ప్రతినిధి రవితేజ గౌడ్, సామాజిక ఉద్యమ నాయకులు, రచయిత పాపని నాగరాజు, బీఎస్పీ విద్యార్థి విభాగం నాయకులు శివకుమార్, జర్నలిస్ట్ రాకేష్, అఫ్రోజ్, అభిషేక్, బైరి నందు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజాపాలనలో అన్నీ ఎగవేతలు.. బంద్ కార్యక్రమాలే..

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్న రైతులు
రాబోయే రోజుల్లో తిరిగి బిఆర్ఎస్‌దే అధికారం
మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు ఎగవేతలు..బంద్ చేసే కార్యక్రమాలు చేస్తుందని...ప్రజలు మళ్లి కెసిఆర్ రావాలని కోరుకుంటున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గంలోని 297 మందికి రూ.60 లక్షల సిఎం సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ఆరోగ్యంపై ప్రాధాన్యత తగ్గిందని ప్రభుత్వ ఆసుపత్రులు అధ్వనంగా మారయన్నారు. కెసిఆర్ కిట్టు, న్యూట్రిషన్ కిట్టు కాంగ్రెస్ సర్కార్ బంద్ చేసిందని మందులేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్నా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు లేవన్నారు. మహిళలకు ఉచిత బస్ అని పెట్టి పురుషుల నుంచి డబుల్ టికెట్ వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో తిరిగి రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం వస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు రాధాకృష్ణశర్మ, కాముని శ్రీనివాస్, కాముని ఉమేష్‌చంద్ర, సాయిరాం, అంజనేయులు,కీసర పాపయ్య, జాప శ్రీకాంత్‌రెడ్డి, కోల రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిండు ప్రాణానికి పోలియో చుక్కలు అవసరం

కౌన్సిల్ సభ్యులు పలుగు గోవర్ధన్ రెడ్డి

**గుమ్మడిదల అక్టోబర్ 12 ప్రభాత వార్త**
గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో ఆదివారం రోజున పల్స్ పోలియో కార్యక్రమంలోభారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు పలుగు గోవర్ధన్ రెడ్డి, పాల్గొని పసి పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పసిబిడ్డలు భావితరాలను కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ అప్పుడే పుట్టిన ది మొదలుకొని ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వెయ్యాలని అలాగే ఆరోగ్యంగా బిడ్డలు ఎదగాలన్న వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు జైపాల్, ఆరోగ్య వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నిండు జీవితానికి పోలియో చుక్కలు తప్పనిసరి

**సదాశివపేట, అక్టోబర్ 12(ప్రభాతవార్త):**
ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేసుకోవాలని సదాశివపేట తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ అన్నారు. సదాశివపేట లోని బసవేశ్వర మందిర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కొన్ని రోగాలు దూరమై ఆరోగ్యవంతంగా ఉంటారని వారి నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో బసవేశ్వర మందిం వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు గందిగా రాజు, కార్య నిర్వాహక అధ్యక్షులు అనిమిశెట్టి జయప్రకాష్, కిరణ్ ప్రభుత్వ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### పుల్‌కల్‌లో...

**పుల్‌కల్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** నిండు జీవితానికి రెండు చుక్కల పల్స్ పోలియో చుక్కలను 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు విధిగా వేయించాలని ఏఎన్ఎం అనసూయ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన పుల్‌కల్‌తో పాటు ఆయా గ్రామాల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. పోలియో రహిత సమాజం ఒకరకు ప్రతి కుటుంబం పెద్దలు తమ వంతు సహకరించాలన్నారు.

### –చౌటకూరు మండలంలో..

మండల కేంద్రమైన చౌటకూరులో గ్రామ పంచాయితీ ఆవరణలో పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆశా కార్యకర్తలు గ్రామాల్లోని ప్రతి ఇంటికి చేరుకుని చిన్నారులు ఉంటే చుక్కలు వేశారు.